నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
శనివారం 06, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## ప్రజాపాలనలోని ప్రతి ధరఖాస్తును జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలి

- ఎలాంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల




2 లో..

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- దిష్టిబొమ్మల్లా సీసీకెమెరాలు
- పట్టించుకోని పోలీసులు



2 లో..

**లక్ష్మిదేవిపల్లి సూర్య (మేజర్ న్యూస్ )-**
మండలంలో నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయి.ఎలాంటి ప్రమాదాలు జరిగినా,చైన్ స్నాచింగ్, హత్యలు, హత్యాయత్నాలు జరిగినా,జాతీయ రహదారుల్లోని సీసీ కెమెరాలు ఆ దశ్యాల ను నిక్షిప్తం చేసేవి. అయితే సంవత్సరం నుచ్చి మండలంలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు.దీంతో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసి న సీసీ కెమెరాలు నేడు అలంకార ప్రాయంగా మారాయి. జిల్లా కేంద్రానికి కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరం లో ఉన్న లక్ష్మిదేవిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు మూలనపడ్డాయి. పట్టించుకోవాల్సిన పోలీసులు వాటిపై దృష్టిసారించడం లేదు. గతంలో ఎస్ఐ లు గా పనిచేసినవారు సుమారు లక్షల వ్య యంతో మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో, పోలీస్ స్టేషన్, ఇల్లందు క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

## పండుగలా ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు

- పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి
- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు




4 లో..

## ప్రజా పాలన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

దోపిడీ పాలన కాదు అరాచక పాలన అసలే కాదు.
ప్రజాపాలనను విమర్శించే అర్హత నీకుగత పాలకులకు లేదు.
మతిభ్రమించి మాట్లాడుతున్నారా బిఆర్ఎస్ నాయకుల్లారా.
వైస్ ఎంపీపీ పై మండిపడ్డ ఎంపీపీ ముత్తినేని సుజాత.




2 లో..

## మన ఊరు- మన బడి నిర్మాణాల్లో కాంట్రాక్టర్ల ఇష్టరాజ్యం

- ఇంజనీరింగ్ అధికారులు కాసుల మురాలకు అమ్ముడుపోయారా...?
- నాణ్యత లోపంగా ఉన్న నిర్మాణాలపై అధికారులు మౌనమేల...?
- కాంట్రాక్టర్ ఇచ్చే కమిషన్లకు ఆశపడి నిబంధనలు గాలికి వదిలేశారా...?
- ప్రభుత్వం మారిన అధికారుల పని తీరు మారదా...?



2 లో..

# ప్రజాపాలనలోని ప్రతి ధరఖాస్తును జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలి



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ధరఖాస్తును అత్యంత జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో గ్రామ పంచాయతీ, ఉపాధిహామి పథకం, రెవిన్యూ, మున్సిపల్, ధరణి, మీ సేవా, టైపిస్టులతో అభయహస్తం దరఖాస్తులు డేటా ఎంట్రి ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ధరఖాస్తు యొక్క సమాచారం ఆన్లైన్లో నిక్షిప్తం చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా అన్ని దరఖాస్తులోని అన్ని అంశాలను నమోదు చేయాలని చెప్పారు. డేటా ఎంట్రీ ప్రక్రియ ఈ నెల 17వ తేదీ వరకు పూర్తి చేయాల్సి ఉన్నందున శనివారం నుండే ఆన్లైన్ చేయు ప్రక్రియను ప్రారంభించాలని చెప్పారు. జిల్లాలోని 481 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాల్టీల పరిధిలోని వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి మహాలక్ష్మి, గృహాజ్యోతి, రైతుబరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. మండలస్థాయిలో తహసిల్దార్లు, యంపిడిఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలని చెప్పారు. జిల్లాస్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిపిఓ, జడ్పి సిఈఓలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని చెప్పారు. డేటా ఎంట్రీ సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలు నమోదులో ఆధార్ నెంబర్, తెల్ల రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. డేటా నమోదుకు గ్రామ పంచాయతీ, ఉపాధిహామి పథకం, రెవిన్యూ, మున్సిపల్, ధరణి, మీ సేవా కేంద్రాలలో పనిచేయుచున్న ఆపరేటర్లుతో పాటు టైపిస్టుల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. రెండు షిఫ్టులలో నమోదు ప్రక్రియ చేపట్టేందుకు షెడ్యూల్ తయారు చేయాలని, నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. నమోదు ప్రక్రియ నూరు శాతం జరుగాలని, ప్రతి ధరఖాస్తు నిశిత పరిశీలనతో అన్ని వివరాలను ఆన్లైన్ చేయాలని చెప్పారు. డిసెంబర్ 28 న ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు ప్రక్రియ 6వ తేదీ వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకున్నామని, అదే స్పూర్తితో ఆన్లైన్ ప్రక్రియను పారదర్శకంగా, నిబద్ధతతో పూర్తి చేయాలని చెప్పారు. ఏ ఒక్క ఎంట్రీని కూడా వదలకుండా ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని సూచించారు. ఎలాంటి తప్పులకు తావులేకుడా చేసేందుకు లాగిన్స్ ఇస్తున్నామని, ఎవరి లాగిన్లో వారే ఎంట్రీలు నమోదులు చేయాలని చెప్పారు. సలహాలు, సందేహాలుంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పార్ధసారధి ఆన్లైన్ నమోదు ప్రక్రియపై పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సీఈఓ విద్యాలత తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ భౌతిక కాయాన్ని సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ పులిగండ్ల.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, ఇల్లందు ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ సీనియర్ బ్యాంకు ఉద్యోగి, బోషాల రమేష్ భౌతిక కాయానికి శుక్రవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు దండు రామచంద్ర యాదవ్, ములుగునూరి రమేష్ గౌడ్, గుమ్మడి విద్యాసాగర్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, టిఎమ్ఆర్పిఎస్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బోశాల దుర్గారావు మాదిగ, నాయకులు మేకల రమేష్, గరికపాటి సంజీవరావు, బోశాల కిరణ్ కుమార్, స్థానికులు నేలమర్రి నాగరాజు, సిహెచ్ రఘు, తదితరులు వున్నారు.

## పటిష్ట పర్యవేక్షణ భద్రతల మధ్య దరఖాస్తులు డేటా ఎంట్రీ చేయాలి

**– రెండు షిఫ్టుల్లో నమోదు ప్రక్రియ చేపట్టాలి**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – పటిష్ట పర్యవేక్షణ, భద్రత మధ్య ప్రజాపాలన దరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో ప్రజాపాలన దరఖాస్తులు డేటాఎంట్రీ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు షిఫ్టుల్లో నమోదు ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డుల వారిగా టీములు కేటాయించాలని, ఆన్లైన్ ప్రక్రియ చేపట్టేందుకు లాగిన్స్ కేటాయించినట్లు చెప్పారు. దరఖాస్తులో ఉన్న అన్ని వివరాలు నమోదు చేయాలని, ఇతరత్రా వివరాలు నమోదు చేయొద్దని చెప్పారు. ప్రతి రోజు డేటాఎంట్రీపై నివేదికలు అందచేయాలన్నారు. దరఖాస్తులు డేటా ఎంట్రీ పూర్తి అయ్యే వరకు సిబ్బందికి ఎలాంటి సెలవులు అనుమతించమన్నారు. ఆపరేటర్లు, కంప్యూటర్లు ఏర్పాటుకు గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డుల వారిగా కార్యాచరణ తయారు చేయాలని, ఆన్లైన్ ప్రక్రియ పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణకు శనివారం ఒక్కరోజు మిగిలి ఉందని, ఎక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసిన ప్రజాపాలన దరఖాస్తులు బండిల్స్ చేసి భద్రపరచాలని చెప్పారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా నమోదు కాకుండా ఉండటానికి వీల్లేదని చెప్పారు. ప్రభుత్వం అత్యంత చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంతంగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం పట్ల భాగస్వాములైన ప్రతిఒక్కరినీ కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియను ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి చేయాలని చెప్పారు. శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో 51 గ్రామ పంచాయతీలు, 26 మున్సిపల్ వార్డుల నుండి 46470 గృహాల లబ్ధిదారుల నుండి 49257 దరఖాస్తులు స్వీకరించి నట్లు చెప్పారు. డిసెంబర్ 28 న ప్రారంభమైన ప్రజాపాలన గ్రామ సభల్లో 441 గ్రామ పంచాయతీలు, 104 మున్సిపల్ వార్డుల్లో (మొత్తం 545) 309797 గృహాల నుండి 291827 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఐదు గ్యారంటీ లు కాకుండా 14817 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సీఈఓ విద్యాలత, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా, సహకార అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం, సూర్యా (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భానోత్ శారద అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీల స్కీములను ప్రజల సంక్షేమం కోసం మొదటి నెలలో రెండు ప్రవేశపెట్టిందని, తొలుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని వెంటనే ప్రవేశపెట్టి మిగిలిన నాలుగు పథకాలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని, ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం అధికారులు వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం శరవేగంగా ముందుకు పోతుందని ఆయన అన్నారు.

**–ప్రజాపాలనపై విమర్శించే అర్హత నీకు లేదు అంటూ వైస్ ఎంపీపీ పై మండిపడ్డ ఎంపీపీ.**

మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలలో రుణమాఫీ చెల్లించలేదంటూ అడిగిన ప్రశ్నకు ఎంపీపీ ముత్తినేని సుజాత గార్షైన సమాధానం ఇస్తూ, మాటలు అనడానికి మీకు ఈ నియోజకవర్గాన్ని పరిపాలించిన నాయకులకు సిగ్గుండాలి అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక నెలలోనే రెండు పథకాలు పేదల ఆరోగ్యం పట్ల పెద్దపీట వేసి పది లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకాన్ని, మహిళలకు ఉచిత సౌకర్యాన్ని వెంటనే అమలు చేస్తే మీరు కళ్ళు మూసుకున్నారా! ఈ రాష్ట్రాన్ని తొమ్మిదిన్నర సంవత్సరాలు ఏలిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసింది అంటూ సమాధానం చెప్పాలని ప్రజాపాలనలో ఉన్నటువంటి ఎంపీటీసీ బేతం రామకృష్ణ గత పది సంవత్సరాలలో నియోజకవర్గంలో ఒక బెడ్ రూమ్ మంజూరు చేయలేదని, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను దోచుకున్నారని ప్రశ్నించగా నోరు మెదపకుండా నోరుమూసుకున్న వైస్ఎంపీపీ. ప్రజాపాలన విమర్శించే ముందు మీరు మంజూరు చేస్తానన్న గొర్రెల యూనిట్లు ఏమైపోయాయి! కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గతంలో పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు యాదవ సంఘాల నుండి గొర్రెల యూనిట్లు ఇప్పిస్తామని మండలంలో లక్షల రూపాయలు డీటీల రూపంలో ప్రభుత్వానికి చెల్లించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు మంజూరు చెయ్యకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పథకాలు పెడితే అడ్డుకోవడం సరైనది కాదని, ప్రజా పాలన కార్యక్రమంలో ఉన్నటువంటి మహిళలు వైస్ ఎంపీపీనీ వివరణ ఇవ్వమని అడిగారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, సోషల్ మీడియాలో అవాక్కులు చవాకులు మాట్లాడుతుంటే ఇక ముందు సహించబమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ ఎండి షరీఫ్ దిన్, మండల కో ఆప్షన్, స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నిద్రపోతున్న నిఘా నేత్రాలు

పోయిన ఏడాది గుర్తుతెలియని లారీ ఢీ కొట్టి బావొచ్చి ప్రధాన కూడలిలో ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం అయిపోయాయి తరువాత వాటిని పట్టించుకునే నాధుడే లేకపోవడంతో మూలన పడ్డాయి.సీసీ కెమెరాలు పనిచేస్తున్న సమయంలో.అప్పట్లో జరిగిన పలు గొడవలు, చోరీ కేసుల్లో నిందితులను, రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహనాలను గుర్తించేందుకు ఎంతో ఉపయోగ పడ్డాయి.ప్రస్తుతం సీసీ కెమెరాలు పనిచేయక దాదాపు సంవత్సరకాలం అయినా మర మ్మతులు చేయించలేదు. అప్పట్లో గ్రామ ప్రజలు నేరాల నియంత్రణ కోసం స్వ చ్ఛందంగా ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు కొంతమంది విరాళం ఇచ్చారు.అయితే తిరిగి వాటి మరమ్మతులు చేపట్టక పోవడంతో ప్రజాధనం వృథాగా మారింది.

**–నేరాలు జరిగితే ఎలా…?**

లక్ష్మీదేవిపల్లి ప్రధాన కూడలిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గతంలో ఏదైనా రోడ్డు ప్రమాదం, గొడవలు, చోరీ తదితర ఘటనలు జరిగితే బాధితులు, నిందితుల ఫొ టోలు సీసీ పుటేజీల్లో నిక్షిప్తమయ్యేవి. నిందితులను సకాలంలో గుర్తించేందుకు అవి పోలీసు లకు ఉపయోగపడేవి. ఇప్పుడు అవి పనిచేయక పోవడంతో నిందితులను సకాలంలో గుర్తించాలంటే పోలీసులకు తలనొప్పిగా మారింది. ఏడాది నుంచి సీసీ కెమెరాలు పనిచేయకపోయినా పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపడంలేదని లక్ష్మీదేవిపల్లి మండల ప్రజలు వాపోతున్నారు. వెంటనే మండల కేంద్రంలో సీసీ కెమెరా వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

## మన ఊరు- మన బడి నిర్మాణాల్లో కాంట్రాక్టర్ల ఇష్టరాజ్యం



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) మన ఊరు– మనబడి నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారు. పినపాక మండలంలో చేగర్షల గ్రామపంచాయతీలో మన ఊరు– మనబడి పథకం కింద ఎంపికైన పాఠశాలలో ఎక్కడ చూసిన అధికారుల అవినీతి మరకలతో కూడిన నాసిరకం నిర్మాణాలే అడుగడుగునా దర్శనమిస్తున్నాయి. ఇసుక, సిమెంటు, కంకర, ఐరన్ నాణ్యత ప్రమాణాలను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి తూతూ మంత్రంగా మన ఊరు–మన బడి నిర్మాణ పనులను పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. అంతేగాక మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో పగుళ్లు పట్టిన గోడలు, నాణ్యతలేని ఇటుకలు, నిర్మాణానికి పనికిరాని ఇసుక వాడుతున్న ఇంజనీరింగ్ శాఖ అధికారులు గానీ, మండల విద్యాశాఖ అధికారి కూడా నోరు మెదకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మారిన అధికారుల పనితీరు మారకపోవడంపై ప్రజల బహిరంగంగానే అధికారుల తీరును విమర్శిస్తున్నారు. పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అయినా చొరవ తీసుకుని అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్లకి బిల్లులు నిలుపుదల చేసి, వారికి సహకరిస్తున్న వివిధ శాఖల అధికారులను సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పండుగలా ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు

**- పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి**
**- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు**






**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )** -పండుగ వాతావరణంలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయని, ఈ సభల్లో గ్యారెంటీ పథకాలకోసం దరఖాస్తు చేసుకుంటున్న ప్రజల నమ్మకానికి అనుగుణంగా పథకాలు అందజేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ మున్సిపల్ పంజాబ్ గడ్డ 8వ వార్డు, చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ గ్రామపంచాయతీలో జరిగిన సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందనే నమ్మకంతోనే ప్రజలు అధికారం అందించారని, ఆ నమ్మకానికి అనుగుణంగా ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను త్వరితగతిన డేటాబేసులో పొందుపర్చి సర్వేను పూర్తి చేయాలనీ కోరారు. ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం చేయవద్దని, ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి పథకం అందేలా చొరవ తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేవిధంగా అధికార యంత్రంగానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గ్రామసభల ప్రత్యేక అధికారి సులోచన, ఎమ్మార్వో కృష్ణ, ఎంపిడివో సత్యనారాయణ, చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘు, సర్పంచ్ బానోత్ గోవిందు, 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, ఈవో బాబురావు, సిఐ పెద్దన్నకుమార్, ఎస్సై ప్రవీణ్, గ్రామా పెద్దలు వాసిరెడ్డి మురళి, కృష్ణ, కాళిదాసు, కౌన్సిలర్లు ధర్మరాజు, భూక్యా శ్రీను, శ్రీనివాస్, యాంద్ర మహేష్, రంగారావు, పాటిమోహన్, దేవదాసు, హరినాథ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**
**- క్రికెట్ లీగ్ ప్రారంభం**





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికిదోహదపడతాయని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య అభిప్రాయపడ్డారు.శుక్రవారము టేకులపల్లి మండలంలోనిపాతర్లగడ్డగ్రామంలోపాతర్లగడ్డక్రికెట్లీగ్పోటీలను ఆయనప్రారంభించారు.ఈసందర్భంగామాట్లాడారు.నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం కాలమానాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోడు ఎస్సై రంజిత్ కుమార్, కోరం సురేందర్ , అన్నారపు రవికుమార్ , గడ్డం మధు రెడ్డి , కేశెట్టి ఖాదర్ బాబు , ఈసం రవీందర్ , చిలువేరు చంద్రశేఖర్ ,సూరే వీరస్వామి కుంజా వీరభద్రం , కుంజ సాంబయ్య , కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు కచ్చితంగా చేయాలి

**-సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్ర వారం బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసా గర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తుందని సిపిఎం కు నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నా రు. ప్రజల్లో కొంత అనుమానం ఉందని అధికా రులు ఆ అనుమానాలకు జవాబులు ఇచ్చే విధంగా ప్రజలకు వివరించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు అధికా రులు సహకరి స్తున్నారని ఆయన తెలిపారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆయన విమర్శిం చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చేందుకు ముందుకు రావడం హర్షనీయమని ఆయన అన్నారు. అయితే ధరఖాస్తులో ఒకే కాలంలో రేషన్ కార్డులు కూడా ఉంటే బాగుండే దని ఆయన అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం చూడాలని ఆయన అన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన పోడు పట్టాలకు రైతుబంధు వచ్చే విధంగా చూడాలని, బ్యాంకు లోన్ కూడా ఇచ్చే విధంగా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ఆయన కోరారు. ఆ సమస్య లు కూడా పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వం అధికారులు చూడాలని ఆయన అన్నారు..



## ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా కృషి చేస్తాం : ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులపల్లి, దాసు తండా గ్రామ పంచాయతీలలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,గృహ జ్యోతి చేయూత వంటి పథకాల గురించి ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సమస్య పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)- మొండికుంటలో పినపాక శాసనసభ్యులను కలిసి వారి సమస్య పరిష్కరించాలి అంటూ వినతి పత్రం అందజేసిన యాదవ సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ గత ప్రభుత్వం యాదవులకు గొర్రెలు మేకలు యూనిట్లు మంజూరు చేస్తామని డీడీలు చెల్లించామని ప్రభుత్వం ఏదో చేయూత అందిస్తుందని అప్పులు చేసి డబ్బులు చెల్లించమని వాటికి వడ్డీలు చెల్లించలేకపోతున్నామని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులుగా తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట మల్లెలమడుగు యాదవ సంఘం నాయకులు, తూము పెద్ద రాఘవులు, సింగం సత్యనారాయణ, దేవరపు శ్రీనివాస్, పురం కృష్ణ, గోసుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**- తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్.**

పినపాక సూర్య (మేజర్ న్యూస్)-ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు,ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు స్వీకరించే వేదిక వద్దనే అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జిరాక్స్ కేంద్రాల వద్ద, మీసేవ సర్వీసు కేంద్రాల వద్ద కొనుగోలు చేయవద్దని పినపాక మండల తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎవరైనా ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమయపాలన పాటిస్తూ ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలలో అధికారులు అందుబాటులో ఉన్నారని,ప్రజలు ప్రజాపాలన దరఖాస్తులు నింపే క్రమంలో ఏమైనా సలహాలు సూచనలు కావాలన్నా ప్రజాపాలన కేంద్రంలో ఉన్న "హెల్ప్ డెస్క్" వద్ద నిర్భయంగా అధికారులను సంప్రదించి, ప్రజాపాలన దరఖాస్తులను పూరించి, అందజేయాలని తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు.



# ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తాం:

### - మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు



మధిర :సూర్య (మేజర్ న్యూస్)

ప్రజాపాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందని మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన కార్యక్రమంలో భాగం గా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ జిల్లా వ్యాప్తంగా సజావుగా కొనసాగుతున్నది. మధిర మండలంలోని ఆత్కూరు గ్రామములో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మధిర మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా దారా బాలరాజు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. పదేళ్ల తర్వాత డిసెంబర్ 3న నిజమైన తెలంగాణ వచ్చిందని ప్రజలు భావిస్తున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, అభివృద్ధి వంటి పేదల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యం తెచ్చామని ప్రతి ఒక్కరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు పేదలను సంపన్నులను చేస్తాయన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షల వరకు పెంచి ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు, ప్రజలు కోరి తెచ్చుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బల్లెపోగు సత్యానందం యూత్ నాయకులు చైతన్య మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు అంకె వేలాద్రి, కే వీరయ్య, లాజరు, మేలుగు వెంకటేశ్వర్లు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి.. ఎంపీడీవో రమాదేవి...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని ప్రజలు సది వినియోగం చేసుకోవాలని కూసు మంచి ఎంపీడీవో రమాదేవి అన్నారు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అభయహస్తం 6 గ్యారంటీ పథకాల దరఖాస్తులు సేకరణ ప్రక్రియ మండల పరిధిలోని భగద్దీడు తండా గ్రామంలో ఎంపీడీవో స్థానిక సర్పంచి బర్మావతు రవితో కలిసి శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజలకు చేరువచేసే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ద్వారా తెలంగాణ ప్రభుత్వం పథకాలు ప్రజలకు అందుబాటులో తెచ్చిందని వారు అన్నారు. సర్పంచి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ కోసం ప్రజలకు ఏర్పాటు చేశామని ఈ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరుకి అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ వలీదిన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య అంగన్వాడి టీచర్లు గ్రామ దీపికలు ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

### -సండ్ర నీ ధుషాలువాలతో గౌరవసత్కారం చేసిన కుటుంబ సభ్యులు

### -నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకంక్షలు తెలియజేసిన : మాజీ ఎమ్మెల్యే సండ్ర

### -మద్దతుగా నిలిచిన అందరకూ బి అర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది : మాజీ ఎమ్మెల్యే సండ్ర





కల్లూరు జనవరి5(సూర్య న్యూస్) :

కల్లూరు పట్టణ పరిధిలోని స్వాగత్ రెస్టారెంట్ ప్రక్కన, బీఅర్ఎస్ మండల నాయకులు కట్టా అర్లప్ప గ నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్లప్ప కుటుంబ సభ్యులు సండ్ర కి పుష్ప గుచ్చాలు అందజేసి, దుశాలువాలతో గౌరవ సత్కారం చేశారు. కల్లూరు పంచాయతీ పరిధి లోని జి డి బి పల్లి లో జరిగిన వివాహా రిసెప్షన్ లో మాజీ ఎమ్మెల్యే సండ్ర పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ....పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులకు అన్ని వేళలా నేను అందుబాటులో ఉంటానని, అందరికీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.... బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు,ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ లు గొర్ల సంజీవరెడ్డి, చల్లగుళ్ళ కృష్ణయ్య, బొబోలు లక్ష్మణరావు, మోదుగు పుల్లారావు, మాజీ జెడ్పీటీసీ మేకల కృష్ణ , బీఅర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, సర్పంచ్ రావి సూర్య నారాయణ, నాయకులు కొరకొప్పు ప్రసాద్ , మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, సరాబు వెంకటేశ్వరరావు, కాటేపల్లి రజినీకాంత్, పొట్రు కిరణ్ , పెద్దబోయిన నారాయణరావు, పాలడుగు శంకర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు అబ్బీరా జమలయ్య, బొక్కా వెంకటేశ్వర్లు, దొడ్డపనేని రవి, మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, యంగల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, బీరవల్లి పురుషోత్తం, పరిగడుపు రాము , బొల్లం వెంకటేశ్వర్లు,చాట్ల సునీల్, ఎస్టీ సెల్ మండల నాయకులు జర్పుల రాములు, ఖమ్మంపాటి నాగేశ్వర రావు, కె . కుటుంబరావు , గొడ్ల రాంబాబు, చిన్న వెంకటి, పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ డైనందిని, కాలమానిని ఆవిష్కరణ



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2024 సంవత్సర డైనందిని, కాలమానిని శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రం ముందు మండల విద్యాశాఖాధికారి బాణాల రామాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో విద్యారంగం అభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాధ్యా యులు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఉమాదేవి మాట్లాడుతూ ఫిబ్రవరి-11,12 తారీఖులలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర విద్యా,వైజ్ఞానిక మహా సభలను మండలం నుండి ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లయ్య,రాంకోటి, మండల అధ్యక్షకార్యదర్శులు దేవేందర్,శంకర్ నాయకులు భాస్కర్, నరసింహారావు, యాకయ్య, భద్రు,బాబురావు, స్వరూప,ఉపేందర్,లక్ష్మయ్య, సతీష్ రాజు,వీరన్న,వెంకన్న ,కోటే శ్వరరావు,నాగశిరోమని,భాగ్యలక్ష్మి,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు రామయ్య అక్షింతలు

### -మంగళ వాయిద్యాలతో ప్రతీ ఇంటికి పంపిణీ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

అయోధ్య లోని శ్రీరామ మందిర ప్రతిష్టలో భాగంగా దేశ వ్యాప్తంగా సాగుతున్న అక్షింతల పంపిణీ కార్యక్రమం ను శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రం కు చేరాయి మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన బ్రహ్మయ్య అనే వ్యక్తి అక్షింతలు తీసుకొచ్చారు .నేలకొండపల్లి లోని సత్యసాయి బాబా మందిరం లో మందిరం ప్రతినిధులకు అందించారు. ప్రతీ ఇంటికి అక్షింతలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలం లోని చెరువుమాధారం లో మంగళ వాయిద్యాలతో ప్రతీ ఇంటికి పంపించే కార్యక్రమం చేపట్టారు. అయోధ్యలో యాగం చేసి పంపించిన అక్షింతలు కావటంతో ప్రజలు అక్షింతలు కోసం పరుగులు పెట్టి తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం భక్త బృందం పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు

### -మూడు కేంద్రాలు....30 కౌంటర్లు...!

### -ప్రజాపాలన సభకు సకల ఏర్పాట్లు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభలను మండల అధికార యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.జమలారెడ్డి దగ్గర ఉండి సభలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ను రూపొందిస్తున్నారు. శుక్రవారం నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో జరిగిన సభ లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మూడు చోట్ల, ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.మొత్తం 30 కౌంటర్లు ను ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్,మండల స్పెషల్ ఆఫీసర్ రమణ. ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీవో కే జమలారెడ్డి, మండల పంచాయతీ అధికారి శివ, సర్పంచి రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు,స్థానిక నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ,మైసా శంకర్,వంగవీటి నాగేశ్వరరావు,కడియాల నరేష్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేజర్లను ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతాం

**ఎం.ఎల్.ఏ మట్టా రాగమయి దయానంద్**





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

రేజర్లను ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రేజర్ల గ్రామంలో శుక్రవారం జరిగిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనకు ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిదిగా హజరైనారు. గ్రామానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.యువకులు భారీ బైక్ ర్యాలీతో సాధర స్వాగతం పలికారు.అనంతరం సీ,సీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేశారు.అనంతరం ఎస్.సి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించిన రేజర్ల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రేజర్ల గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు తుమ్మల, పొంగులేటి , భట్టిల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి నిర్వాసితులకు రావలసిన బాకాయలు వెంటనే అందజేసేలా కృషి చేస్తామని, మీలో ఒకరిగా ఉంటూ, ప్రజాసేవ చేస్తామన్నారు. రేజర్ల గ్రామపంచాయతీకి అత్యధిక నిధులు కేటాయించి అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని సందర్శించి,లబ్దీదారుల నుండి ధరఖాస్థులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఎం.పి.పి దొడ్డా హైమావతి శంకర్ రావు,సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు, సొసైటీ చైర్మన్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, దామోదర్ రెడ్డి, నారాయణవరపు శ్రీనివాసరావు, భీమిరెడ్డి పుల్లారెడ్డి, ఎంపీపీ దొడ్డా హైమావతి, తహశీల్దార్ యోగేశ్వరరావు, ఆరే జానీమియా ,నరేష్, కమల్ పాషా,గాదే చెన్నారావు, మహేష్,విరివాడ అజయ్, శివ, దిలీప్, వంగరి రాకేష్,భత్తుల భరత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమీక్ష లో- పాలేరు పై తుమ్మల మమకారం...

**సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్....**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

సీతారామప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలతో పాలేరు ప్రజల పాదాలు కడుగుతాఅని తుమ్మల అన్న మాట తుమ్మల ఖమ్మం నియోజకవర్గము వెళ్ళినా పాలేరు ప్రజలను మరిచినట్టులేదు. నిన్నజరిగిన సాగునీటి సమీక్ష లో ఇతర ప్రాజెక్టులతో పాటు ప్రదానంగా సీతారామ ప్రాజెక్టు పై పూర్తి స్థాయిలో సమీక్ష చేశారు.గడిచిన ఐదు సంవత్సరాలుగా ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తోంది అని ,ఇప్పటి వరకు 7000 కోట్లు ఖర్చు అయినప్పటికి ఏడు ఎకరాల కు నీరు ఇవ్వలేక పోయారని ,ఇది పాలేరు రిజర్వాయర్ కు లింకు ఇచ్చినప్పుడే ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యం నెరవేరుతుంది అని తుమ్మల అధికారులను అప్రమత్తం చేశారు. పాలేరు ప్రజలకు ఇచ్చిన మాట మరోమారు అధికారులవద్ద ప్రస్తావించి ప్రజలకు తానిచ్చిన మాట నిలబెట్టుకొనే నికాసైన నాయకుడిగా నిరూపించుకొన్నారు.సాగర్ జలాలు రాకపోయినా, సకాలంలో వర్షాలు కురువకపోయినా , ఆకేరు ఎండినా పాలేరు రిజర్వాయర్ నీటితో నిండుగా ఉండాలి అంటే దిగువన ఉన్న గోదావరి జలాలను ఎగువకు ఎత్తిపోసి సితారామప్రాజెక్ట్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపటమే ఏకైక మార్గం గా భావించిన తుమ్మల సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు ప్రజల పాదాలు కడుగు తానని మాట ఇచ్చారు. పాలేరు ప్రజలు గతంలో మాట తప్పినా తుమ్మల తన మాటకు కట్టుబడి ఉన్నారని, పాలేరు ప్రజలను మరువకుండా పనిచేస్తున్నారు అని పాలేరు ప్రజలు అనుకొంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు త్రాగునీరు శాశ్విత పరిష్కారానికి గోదావరి జలాలే ఏకైక మార్గమని భావించి న తుమ్మల తన రాజకీయ జీవిత లక్ష్యంగా తలచి 7లక్షల ఎకరాలకు ఆయకట్టు, 3లక్షల ఎకరాలకు స్థిరీకరణ తో వెరసి 10 లక్షల ఎకరాల కు గోదావరి నీటితో రైతుల పొలాల్లోకి నీటిని మళ్ళించడానికి





సుమారు 15000 వేల కోట్ల అంచనాలతో సీతారామ ప్రాజెక్టు ను తుమ్మల పట్టుబట్టి రూపొందించిన విషయం విధితమే.ఈ ప్రాజెక్టు నత్తనడక నడుస్తున్న తీరు తుమ్మలను కలిచివేసింది.ఈప్రాజెక్ట్ పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల కళ్ళలో ఆనందం చూసి నారాజకీయ జీవితం పరిపక్వత చెందేలా ముగించాలని తన సన్నిహితులవద్ద ప్రస్తావన చేస్తున్న తుమ్మల అవకాశం దొరికిన పృుడల్లా జిల్లా అభివృద్ధి కి పాటుపడుతు జిల్లా అభివృద్ధి ప్రదాతగా పేరు తెచ్చుకొన్నారు. శాఖ ఏదైనా మంత్రి పదవి వచ్చినప్పుడల్లా ఆ మంత్రుత్వ శాఖకు వన్నే తెస్తూనే సాగు నీటిపై దృష్టి సాధిస్తు తాను రైతు పక్షపాతినని నిరూపించుకొనేవారుతుమ్మల.యాదృచ్చికంగా ఆ రైతు శాఖ ఇప్పుడు వరించినా ఆరైతుకు కావల్సిన నీటిని మరువక పోవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం లో ఆనందం కలుగుతుంది.తుమ్మల తన రాజకీయ జీవిత లక్ష్యం సీతారామ ప్రాజెక్టు సకాలంలో పూర్తి కావలిఅని ఖమ్మం జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.ఇది పూర్తి కావడాని భద్రాచలం సీతారామచంద్ర మూర్తి తుమ్మలకు అపారశక్తిని ఇవ్వాలని మనందరం కోరుకుందాం...

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన సండ్ర



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సండ్ర , మహేష్ యువసేన వల్లభనేని పవన్, పర్వతనేని వేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముద్రించిన నూతన క్యాలెండర్ ను మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణా రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకరరావు, వీరపనేని బాబీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు అద్దంకి అనిల్, గుండ్ర రఘు, నాయకులు నరుకుళ్ళ శ్రీనివాసరావు, మాధురి మదు, రతికంటి సత్యనారాయణ, జొనల్ అద్యక్షులు కొడిమెళ్ల అప్పారావు, మోరంపూడి ప్రసాద్, పాలకుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఉద్యమ నాయకుల కృతజ్ఞతలు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని టీ.ఎల్. పేట గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జే.ఏ.సీ ఏన్కూర్ మండల అధ్యక్షుడు గిద్ద గిరి సత్యనారాయణ, ఉద్యమ నాయకుడు ఇంజం దేవదాస్, దరఖాస్తులు ఇచ్చారు. ప్రభుత్వం పెట్టిన 250 గజాల ఇళ్లస్థలం, ఇందిరమ్మ ఇళ్ళ కోసం ఈ దరఖాస్తులు పెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సంవత్సరాల తరబడి ఉద్యమం చేసి కేసులు ఎదుర్కొని తెలంగాణ సాధించుకోవడం జరిగిందని, గిద్ద గిరి సత్యనారాయణ అన్నారు. ఉద్యమకారుల సాధక బాధకాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తింపు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఉద్యమ కారుల తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్.టి.సి విజిలెన్స్ కానిస్టేబుల్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



సత్తుపల్లి డిపోలో విధులు నిర్వహిస్తున్న ఆర్.టి.సి విజిలెన్స్ కానిస్టేబుల్ నరేష్ శుక్రవారం ఓ ప్రయాణీకురాలు బస్సులో పోగొట్టుకున్న రూ.50 వేల విలువగల మొబైల్ ను అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన పోల్కంపల్లి కవిత గురువారం హైదరాబాదు నుండి సత్తుపల్లి కి వచ్చింది. అనంతరం బస్సు దిగివెళ్ళిపోయిన ఆమె కొంచెం సమయం తరువాత తన మోబైల్ లేని విషయాన్ని గమనించింది.ఈ సమయంలో డిపోలోకి వచ్చిన బస్సును తనిఖీ చేసిన కానిస్టేబుల్ కి మోబైల్ కనిపించటంతో తీసి భద్రపరిచాడు.అదే సమయంలో ప్రయాణీకురాలు తన నెంబర్ కి ఫోన్ చెయ్యగా విజిలెన్స్ కానిస్టేబుల్ నరేష్ ఫోను తీసి తన వద్దనే ఫోన్ ఉన్నదని, టికెట్ తో సహా తగిన ఆధారాలతో వచ్చి తీసుకోవాలని కోరగా ఆమె తమ్ముడు, కొంతమంది బంధువులు వచ్చి సత్తుపల్లి డిపో ఏడీసీలు పివి రావు, జి బాలస్వామి సమక్షంలో మొబైల్ తిరిగి దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె ఆర్టీసీ యాజమాన్యానికి, సత్తుపల్లి డిపో మేనేజర్ కి, ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్ కే.నరేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

# రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి



**– జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో)రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, 4 మున్సిపాలిటీల్లో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలతో సమర్ధవంతంగా నీటి సరఫరాను అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ సమావేశపు మందిరంలో వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఇర్రిగేషన్, విద్యుత్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 4 మునిసిపాలిటీలు, 589 గ్రామాల నివాస ప్రాంతాలలోని జనాభా ఎంత, జనాభాకు సరిపోయేంత నీరు లభ్యతపై సమీక్షించారు. జిల్లాలో ఉన్న త్రాగునీటి వనరులు, వాటిలో నీటి లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అమృత్ పథకం క్రింద 18 ఇఎల్ఎస్ఆర్ ల నిర్మాణం చేపట్టి 16 నిర్మాణాలు పూర్తిచేసుకుని, వాడకంలోకి తెచ్చామన్నారు. మిగతా 2 నిర్మాణాలు వారం లోపు పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలన్నారు. 685 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటీలో ఒక ఇఎల్ఎస్ఆర్, 27.42 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు మంజూరు చేసుకొని, 93 శాతం మేర పూర్తి కాగా, మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధిర పట్టణంలో 104.01 కిలోమీటర్ల పైప్ లైన్, 5 నిర్మాణాలు మంజూరు చేసుకొని, 91 శాతం పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గత అనుభవాల దృష్టిలో పెట్టుకొని, సమస్యాత్మక ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. త్రాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన పనుల మంజూరుకు ప్రతిపాదనలు ఉన్నచోట వెంటనే సమర్పించాలన్నారు. కార్యాలయాలు, డే, రెసిడెన్షియల్ విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు తదితర అన్ని ప్రభుత్వ సంస్థల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు ఇచ్చి, నీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మిషన్ భగీరథ ఎస్ఇ సదా శివకుమార్, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, మునిసిపల్, విద్యుత్, ఇర్రిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలి



**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్య బ్యూరో)ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజాపాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ అన్నారు. ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువు ఉన్నప్పటికీ, మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో సంక్రాంతి లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఆన్లైన్ ప్రక్రియ సూచించిన కేంద్రాలు, ఎంపిడివో, తహసీల్దార్, మునిసిపల్ కార్యాలయాలు తదితర దగ్గర మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం చేసినట్లు, ప్రక్రియను వారి సమక్షంలో చేపట్టాలని, సందేహాలుంటే వారితో నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో ఉన్న వివరాలు నమోదు చేయాలని, యూజర్ ఐడి, లాగిన్ లు గోప్యంగా ఉంచాలని, ఇతరులకు ఇవ్వవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిపిఓ హరికిషన్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎం ఈ బైక్ ఏడిఎంఎస్ ఈవి ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ : జనవరి 5 ఖమ్మం నగరం ఖమ్మంలో బైపాస్ రోడ్ లో గల వాసిరెడ్డి కళ్యాణ మండపం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ఎం ఎం ఈ బైక్ ఎలక్ట్రిక్ షోరూం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ ఈ బైక్ షోరూంను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో షోరూం పార్ట్నర్స్ నజీర్, ఉమర్ లను మంత్రి తుమ్మల అభినందించారు ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పదముల దూసుకుపోతున్న సమయంలో కస్టమర్లకు పెట్రోల్ ఆదా చేసే ఎలక్ట్రిక్ ఈ బైక్ లు ప్రజలకు అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని పెట్రోల్ ఆదా చేసుకోవచ్చు కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా ప్రజలు కస్టమర్లు వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల అన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం నెట్ వర్క్, మార్కెటింగ్ ఆల్ కోర్ కమిటీ లీడర్స్, కమిటీ మెంబర్స్, నజీర్ ఖాన్, షారుక్ ఖాన్, జావేద్, గోపి నాయుడు, రాము, నరేష్, హరీష్, నరేంద్ర, నగేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు



# డ్రాగన్ ఫ్రూట్ సాగుకు మన వాతావరణం అనుకూలంగా ఉంటుంది



**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**

ఖమ్మం, (సూర్య బ్యూరో)డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయడం, మన వాతావరణానికి అనుకూలంగా మొక్కలను మలచడం స్ఫూర్తినిచ్చే అంశమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, రఘునాథపాలెం మండలం శివాయిగూడెంలో రైతు బానోతు భీమ్లా నాయక్ డ్రాగన్ ఫ్రూట్స్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వియత్నాం, థాయిలాండ్, అమెరికా దేశాలలో పండే డ్రాగన్ ఫ్రూట్ ను తెలంగాణ లో వివిధ రకాల వెరైటీలలో పండించడం అభినందనీయమని అన్నారు. బ్లడ్ షుగర్ తగ్గించడం, మలబద్ధకం సమస్యను నివారించడం, ఎముకలను గట్టిపరచడం, గుండె సంబంధ వ్యాధులను రాకుండా చూడడం ఈ పండు చేస్తోందన్నారు. ఒకసారి నాటితే డ్రాగన్ ఫ్రూట్ 20 ఏళ్ల పాటు దిగుబడి ఇస్తుందన్నారు. మంచి డిమాండ్ ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తోటల పెంపకం ఎంతో లాభదాయకమని, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, సహకార సంఘం అధ్యక్షులు తాతా రఘురామ్, సాదు రమేష్ రెడ్డి, మలీదు జగన్, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, హైదరాబాద్ విజయవాడ లో ఉన్న కార్పొరేట్ వైద్యానికి దీటుగా ఖమ్మం నగరంలోని ప్రశాంతి హాస్పిటల్ లో పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మ నాగేశ్వరరావు. హఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ లో ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంతి హాస్పటల్ సేవలను మంత్రి తుమ్మల కొనియాడారు. అన్ని విభాగాలకు సంబంధించి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని అందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని అన్నారు. అనంతరం ప్రశాంతి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ భరత్ బాబు మాట్లాడుతూ పదేళ్లుగా కార్పొరేట్ హాస్పిటల్ కి దీటుగానే వైద్యం అందించామని, కరోనా లాంటి సమయంలోనూ ప్రాణాలను పణంగా పెట్టి అనేకమందికి ప్రాణాలను కాపాడమని తెలిపారు గతంలో ఖమ్మంలో కిటికీలు కేరుంటే హైదరాబాదు లేక విజయవాడ ఆసుపత్రికి రోగులు తీసుకొని వెళ్తే మార్గమధ్యంలోనే వైద్యం అందక అనేకమంది మృతి చెందినటువంటి సంఘటనలు చూసి ఖమ్మంలోనూ ప్రశాంతి హాస్పిటల్ లో వైద్యం అందించాలని నిర్ణయించుకున్నాం. అందుకే రోగుల ప్రాణాలను కాపాడేందుకు శక్తివంచన లేకుండా తక్కువ ఖర్చుతో పేద మధ్యతరగతి కుటుంబాలను ఆదుకుంటూ వారికి అండగా నిలుస్తున్నాం ఈ 10 ఏళ్లలో మాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు భవిష్యత్తులో కూడా ఇలాగే అండగా నిలవాలని కోరుకుంటున్నాన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు ఖమ్మం మేయర్ నీరజ, కార్పొరేటర్ కమర్తపు మురళి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, సాదు రమేష్ రెడ్డి, ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా. కంభంపాటి నారాయణరావు, డా. జగదీష్ బాబు, ఆర్ఎంపీల సంఘం జిల్లా నాయకులు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు ఆసుపత్రి యాజమాన్యం ప్రశాంతి హాస్పటల్ వైద్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### – ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సి అండ్ ఎండికి వినతి

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గుర్తింపు కార్మిక సంఘం–ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరాంని శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణిలో హైపర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని లేదా జీవో నెంబర్ 22ను వెంటనే అమలు చేయాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబసభ్యులకు ఈఎస్ఐ ఆసుపత్రులలో వైద్య సౌకర్యం అందించాలని, గతంలో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం బోనస్ పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన లీవులు, పండుగ సెలవులు కల్పించాలన్నారు.



దీనిపై సి అండ్ ఎండి బలరాం సానుకూలంగా స్పందించి వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.అక్బర్ అలీ, రామగుండం రీజియన్ కార్యదర్శి బుర్ర తిరుపతి,బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి క్రిస్టోఫర్, ఇల్లందు రీజియన్ కార్యదర్శి దేవరకొండ శంకర్, రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ కూడా ఐదు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

### -గ్రామ సభ లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం, ప్రజాపాలన గ్రామ సభ లో భాగంగా శుక్రవారం అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ లో ఆర్ టి సి బస్టాండ్ ఆవరణలో సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సభకు ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై ప్రజలందరూ కూడా ఐదు గ్యారంటీలకు దరఖాస్తులు సమర్పించి, ప్రగతి పథంలో ముందుకు సాగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి 1923 దరఖాస్తులను లబ్ధిదారుల నుంచి స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత , వైస్ ఎంపీపీ, స్థానిక ఎంపీటీసీ, కో ఆప్షన్స్ మెంబర్స్, ఎమ్మార్వో,ఎంపీడీవో,ఏడిఏ మండల స్టేషన్ ఆఫీసర్ వీరన్న , అన్ని పంచాయతీలకు సంబంధించిన సెక్రెటరీలు అశ్వాపురం ప్రజాపాలన టీం లీడర్ ఏ ఈ చక్రధరాచారి , అశ్వాపురం పంచాయతీ సెక్రెటరీ సగ్గుర్తి కృష్ణ చైతన్య, స్థానిక సీఐ అండ్ ఎస్సై, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లందు మండలంలో జాతీయ రహదారి భూముల సర్వే

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు మండలంలో నుండి వెళ్తున్న జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి తాసిల్దార్ కోట రవికుమార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సర్వేర్ ప్రియాంక, ఆర్.ఐ పద్మ, కామేశ్వరరావు లు సర్వే జరుపుతున్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ రహదారి కింద ఎంత మంది రైతుల భూములు కోల్పోతున్నారో సర్వే ద్వారా తెలుసుకుంటున్నారు.





## ప్రజాపాలన గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

### - కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–16వ వార్డు న్యూ గొల్లగూడెంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన భాగంగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతా లక్ష్మి , కౌన్సిలర్ మాచర్ల రాజకుమారితో కలిసి దరఖాస్తుల స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా అన్నట్టుగా, మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు,10 లక్షల వరకు మెడికల్ ఖర్చులను ఇచ్చింది అలాగే మిగతా గ్యారంటీలు మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, చేయూత దరఖాస్తులు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించిందని అన్నారు కావున 16 వార్డు న్యూ గొల్లగూడెం ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మన యొక్క వార్డులో ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ధర్మరాజు, పోలోజు సత్యనారాయణ చారి , ఆర్పీలు, అంగన్వాడి టీచర్లు, వార్డు యూత్, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన పాండురంగాచార్యులు

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )–గత 30 సంవత్సరాల నుంచి కొవ్వూరు రైల్వే లైను సాధించుటకు కృషి చేస్తున్న కొదమసింహం పాండురంగ చార్యులును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సన్మానించారు . సత్తుపల్లి మటుకు పూర్తయిన రైల్వే లైను కొవ్వూరు దాకా పొడిగించుటకు అప్ టు అశ్వారావుపేట ల్యాండ్ ఎక్కువ పెట్టాలని అందుకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను కలవటంలోభాగంగా శుక్రవారం ఖమ్మం నియోజవర్గం సూర్య తండాలో మంత్రి కలిశారు . రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా కేంద్ర రైల్వే శాఖ అధికారులకు రైల్వే శాఖ మంత్రికి లెటర్స్ పంపిస్తామని తుమ్మల హామీ ఇచ్చినట్లు కొదమసింహం పాండురంగాచార్యులు తెలిపారు . గతంలో సత్తుపల్లి లాగా కృషి చేశావని అదేవిధంగా ఇప్పుడు కూడా కృషి చేస్తామని రైల్వే పోరాట కమిటీ సభ్యులకు హామీ ఇవ్వటం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో జాటోత్ కృష్ణ, భానోత్ ధర్మ, మోడ్ విజయ్, కల్లూరు కృష్ణ పాల్గొన్నారు.



## ప్రజాపాలన గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

### – కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటి పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా అన్నట్టుగా, మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు, 10 లక్షల వరకు మెడికల్ ఖర్చులను ముందుగానే అన్నట్టుగా ఇచ్చిందన్నారు. అలాగే మిగతా గ్యారంటీలు మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, చేయూత దరఖాస్తులు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించిందని తెలిపారు. ఈ నెల 5, 6 తేదీల్లో 16 వార్డు న్యూ గొల్లగూడెంలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ధర్మరాజు, పోలోజు సత్యనారాయణచారి, ఆర్పీలు, అంగన్వాడి టీచర్లు, వార్డు యూత్, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మేదరబస్తిలో శ్రీరామ అక్షింతల పంపిణి

### – వార్డ్ కౌన్సిలర్ బండి నరసింహారావు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి 19వ వార్డ్‌లో 500 ఏళ్ల కల సాకారం అవుతున్న తరుణాన అయోధ్యనుండి వచ్చిన శ్రీరామ పూజిత అక్షింతలను వార్డ్ కౌన్సిలర్ బండి నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతి గడప గడపకు అందచేశారు. ఈ అక్షంతల వితరణ కార్యక్రమంలో వార్డు ప్రజలందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు...

### – తహాశీల్దార్ వీరభద్ర ప్రసాద్.



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు, ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు స్వీకరించే వేదిక వద్దనే అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జిరాక్స్ కేంద్రాల వద్ద, మీసేవ సర్వీసు కేంద్రాల వద్ద కొనుగోలు చేయవద్దని పినపాక మండల తహాశీల్దార్ వీరభద్ర ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమయపాలన పాటిస్తూ ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలలో అధికారులు అందుబాటులో ఉన్నారని, ప్రజలు ప్రజాపాలన దరఖాస్తులు నింపే క్రమంలో ఏమైనా సలహాలు సూచనలు కావాలన్నా ప్రజాపాలన కేంద్రంలో ఉన్న "హెల్ప్ డెస్క్" వద్ద నిర్భయంగా అధికారులను సంప్రదించి, ప్రజాపాలన దరఖాస్తులను పూరించి, అందజేయాలని తహాశీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య సుడిగాలి పర్యటన







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని కొమరారం గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రజాపాలన తీరుతెన్నులను పరిశీలించి గ్రామ కార్యదర్శి సహాయకులకు తగు సూచనలు అందజేశారు. ప్రభుత్వ పథకాలను అందించే విషయంలో ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం ఇల్లందు పట్టణములోని 21 వ వార్డులో ప్రజా పాలన లో పాల్గొన్న ప్రజలకు పలు సందేహాలకు నివృత్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలదని అర్హులైన వారందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. ఖమ్మం వెళ్లిన కోరం కనకయ్య జిల్లా కలెక్టర్ పీవీ గౌతమను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించారు. ఖమ్మంలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్తును కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఖమ్మం శ్రీ సిటీలోని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేని అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరం కనకయ్య వెంట ఇల్లెందుకు చెందిన ప్రముఖ పట్టణ నాయకులు వున్నారు.

# వ్యాపారంలో పోటీ స్నేహపూర్వకంగా సాగాలి

**- ఖ్యాతిగడించిన రాంరాజ్ సంస్థ**

**- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - ఏజెన్సీ ప్రాంతాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కార్పొరేట్‌స్థాయి వ్యాపార సంస్థలు స్థాపించడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్‌కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాంరాజ్ కాటన్ షాపింగ్ మాల్‌ను శుక్రవారం కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. వ్యాపారుల మధ్య పోటీ స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. సరైన రీతిలో వ్యాపారాలు నిర్వహించి వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కార్పొరేట్ స్థాయిలోని వ్యాపారాలను స్వాగతిస్తున్నామని, వ్యాపారాభివృద్ధితోనే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, పట్టణ, పరిసర ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. రాంరాజ్ సంస్థ ప్రపంచ ప్రఖ్యాతిగడించిన సంస్థ అని, ఈ సంస్థను కొత్తగూడెంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. మాల్ ప్రారంభం సందర్భంగా కూనంనేనిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాషా, నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరాస్వామి, బానోత్ గోవిందు, యాంద్ర మహేష్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడి దేవరంకు నివాళులర్పించిన ఎంపిపి ముత్తినేని



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - మండల పరిధిలోని కళ్యాణపురం గ్రామపంచాయితీ వాస్తవ్యులు గుమ్మడి దేవరం ఈ నెల 4వ తేదీ రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ ముత్తినేని సుజాత శుక్రవారం వారి పార్దీవ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే వికసిత్ భారత సంకల్పయాత్ర చేపట్టినట్లు ఆర్‌ఎస్సిటిఐ నిర్వాహకులు నవీన్‌బాబు తెలియజేశారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ వద్ద ప్రజలకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రతిబింబించేలా అవగాహన కల్పించారు. గిరిజనులు, ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలను వివరించారు. బ్యాంకింగ్ ,పోస్టల్ సేవల సైతం ఈ కార్యక్రమంలో వివరించారు. ఎస్బిఐ, ఆర్‌ఎస్సిటిఐ ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ వివరాలను వివరించారు. అనంతరం క్యాలెండర్లు, వికసితభారత్ పాంప్లెట్లు, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అనిల్, పోస్టల్ సిబ్బంది దీక్షితులు, శ్రీరామ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు నాయకులు శ్రీనివాసరెడ్డి ,పెద్దా చారి, ఐకెపి వివోఏలు, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడునికి ఘన సన్మానం

**ఇంగ్లీష్‌లో బోధించడంలో మంచి అనుభవజ్ఞుడు రవి**
**- ఎంఈఓ వీరాస్వామి**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - పినపాక మండలం జడ్పిహెచ్‌ఎస్ దుగినేపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న రవి బదిలీపై వెళుతున్న కారణంగా శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బదిలీల్లో భాగంగా ఉపాధ్యాయులు రవి అన్నపురెడ్డిపల్లి బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వీరాస్వామి మాట్లాడుతూ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రవి పదేళ్ల క్రితం పాఠశాలలో నియామకం చెంది విద్యార్థిని విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పి ఆంగ్లంలో మేలుకువలు నేర్పారన్నారు. తర్వాత హైస్కూల్ ఎఫ్ఎసి హెడ్మాస్టర్‌గా బాధ్యతలు తీసుకొని పాఠశాల నిర్వహణను జిల్లాలో అన్ని విభాగాల్లో ముందు ఉంచారన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పినపాక మండల నోడల్ ఆఫీసర్ నాగయ్య, జెడ్పిహెచ్‌ఎస్ జానంపేట ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, జెడ్పిహెచ్‌ఎస్ దుగినేపల్లి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, దుగినేపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేటలో అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం రామభక్తుల ఆధ్వర్యంలో అయాధ్య రామపూజిత అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం పురస్కరించుకొని బలరాముని ప్రతిష్ఠా ప్రాంతంలో పూజించబడిన స్వామి అక్షింతలు ఇప్పటికే పేటకు చేరుకోవడం జరిగింది. కాగా ఇక్కడ దేవాలయంలో ప్రత్యేక పూజలు, శోభాయాత్ర చేసిన అనంతరం రామభక్తులు పూజించబడిన అక్షింతలను భక్తులకు పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలో హిందు బంధుబంధువులకు అక్షింతలు, రామాలయ ప్రారంభ వేడుకలకు సంభందించిన ఆహ్వాన పత్రిక, స్వామివారి ఫొటోను జై శ్రీరామ్, జై శ్రీరామ్ నినాదాలతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన రామభక్తులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొన్న ఎంపిపి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) - స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం మండలంలోని పలు పంచాయతీల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొన్నారు. అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ, నారాయణపురం, వినాయకపురం, ఊట్లపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతి కార్యాలయాల వద్ద నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎంపిపి పాల్గొని ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కంగాల పరిమేష్, ఎంపిఓ సీతారామరాజు, ఎఇ కృష్ణయ్య, కృష్ణార్జునరావు, అంగన్‌వాడీ, పంచాయతీ సిబ్బంది, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్వామివారిని దర్శించుకున్న దేవానాథ్ రామానుజ జీయర్ స్వామి..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని ప్రసిద్ధి దేవాలయం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవానాథ్ రామానుజ జీయర్ స్వామి శు క్రవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మంగళవాయిద్యాలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్‌స్వామి మంగళ శాసనాలతో సంచార ధనుర్మాస కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రతకల్ప ప్రాముఖ్యత, విశిష్టత, నియమ నిబంధనలు ఫలితాలు, ప్రవచనాలు, దైవ మార్గ సూత్రాలు, సత్సంగ ప్రాముఖ్యత, గురించి భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీయర్‌స్వామి శిష్య బృందం, అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**– డాక్టర్ ఎస్.సోమరాజుదొర**




ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – శ్రీ గౌరీ హాస్పిటల్ పాల్వంచ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన మండల పరిధిలోని కమలాపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ ఎస్.సోమరాజుదొర (ఎంఎస్ జనరల్ సర్జన్) శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమలాపురంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం మధ్యాహ్నం 1.00ల నుంచి 5.00 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పెద్దలు, మహిళలు వృద్ధులు, పిల్లలందరికీ కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని కమలాపురం, చలమన్ననగర్, సూరంపాలెం, నల్లమూడి, గండిప్రోలు, సీతాయిగూడెం, పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు.

# సిఎంపిఎఫ్‌లో జరుగుతున్న అవినీతిపై కేంద్రం దృష్టి

**– కార్మిక చట్టాలు, హక్కులపై పోరాడేది బిఎంఎస్**
**– ప్రధానికి ఫిర్యాదు చేసిన బిఎంఎస్ నేత లక్ష్మారెడ్డి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని ఎఐకెఎంఎస్– బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి కోరారు. ఈ నెల 3వ తేదీన సిఎంపిఎఫ్‌లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఫిర్యాదు చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కార్మిక చట్టాలు, హక్కులకై పోరాటాలు చేసేది బిఎంఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, బొగ్గుశాఖ కార్యదర్శికి కూడా సదరు లేఖ ప్రతులను అందచేశారు. సింగరేణి కార్మికులు నెల నెల జమ చేసేది రూ. 1.23 కోట్లను సిఎంపిఎఫ్ ట్రస్ట్ అధికారులు దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (డిహెచ్ఎఫ్ఎల్) లో పెట్టుబడిగా పెట్టినట్లు లక్ష్మారెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న కాగ్, సదరు సంస్త నష్టాల్లో ఉన్న వేల కోట్ల పెట్టుబడి ఎలా పెట్టారని ప్రశ్నిస్తూ దానికి సంబంధించిన వివరాలను సిఎంపిఎఫ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా ట్రస్ట్ అధికారులు పెట్టుబడిని తిరిగి తీసుకునేందుకు ప్రయత్నించాల్సి ఉన్నప్పటికి మిన్నకుండిపోయారని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి అందించిన లేఖతో ప్రధానమంత్రి కార్యాలయంలో (పిఎంఓ) స్పందించడమే కాకుండా ఈ మేరకు విచారణ చేపట్టాలని బొగ్గుశాఖను కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు ఆదేశించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి సిఎంపిఎఫ్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై బిఎంఎస్ ఆది నుండి కేంద్ర బొగ్గుమంత్రిత్వశాఖకు అనేకదఫాలుగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కాగా ప్రధానికి బిఎంఎస్ ఆధ్వర్యంలో నేరుగా ఫిర్యాదు చేయడంతో సిఎంపిఎఫ్ చిట్టా కదలడం హర్షణీయమన్నారు.

# పోలీసుల కళ్ళు కప్పి సిటీలోకి వస్తున్న భారీ వాహనాలు

**– ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకోండి**
**– మండల ప్రజలు**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం పట్టణంలోనికి భారీ వాహనాలు పగలు 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అనుమతి లేకపోవడంతో బైపాస్ నుంచి వెళ్ళవలసి ఉంది కానీ కొంతమంది లారీ డ్రైవర్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ భద్రాచలం మణుగూరు నుంచి వచ్చే వాహనాలు బైపాస్ నుంచి వెళ్లకుండా నవభారత్ చాతకొండ మీదుగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని బావర్చి దగ్గర మెయిన్ రోడ్డు మీదకి వస్తున్నాయి. ఆ దారిలో కళాశాలలో పాఠశాలలు ఉండటంతో కాలేజీలు వదిలే సమయానికి భారీ వాహనాలు వస్తూ ఉండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యి ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే నిత్యం రద్దీగా ఉండే బావొచ్చి సెంటర్ వద్ద వాహనాలను సిటీలోకి రానివ్వకుండా ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను పెట్టాలని మండల ప్రజలు విద్యాసంస్థల యజమానులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.



# అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**– పాల్గొన్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం అన్నదాన సత్రంలో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, మేడిద సంతోష్ గౌడ్, గుడివాడ సత్యం, శంకర్ మణి, ఎన్‌పీ.చారి, బిఎన్.చారి, బేతంశెట్టి వెంకట్, మల్లెల నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 'సూర్య' ఎఫెక్ట్‌తో స్పందించిన మండల అధికారులు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలం లోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో గ్రామంలో సేకరించిన చెత్తనంతా ముర్రేడు వాగులో వేసి నిప్పు పెట్టడంతో చుట్టుపక్కల ప్రజలు చుట్టూ ఉన్న విద్యాసంస్థలలో ఉండే విద్యార్థులు పొగతో తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. విషయాన్ని తెలుసుకున్న "సూర్య" దినపత్రిక పొగతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న విద్యార్థులు ప్రజలు అనే వార్తను ప్రచురించడంతో శుక్రవారం స్పందించిన అధికారులు స్థలాన్ని అంతా శుభ్రం చేసి సమస్యను పరిష్కరించారు.



# బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ఐక్యంగా ముందడుగు..

**-మార్చి ఖమ్మంలో జరిగే మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి... డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 5) మండలంలోని మాదారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ భారత విప్లవోద్యమం అనేక ఒడిదోడుకులను ఎదుర్కొంటుందన్నారు.మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారి విధానం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు.ఆ కృషి కొనసాగింపే మూడు పార్టీల ఐక్యత అని అన్నారు.14 రాష్ట్రాలలో,వివిధ స్థాయిలలో పనిచేసే మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు.2024 మార్చ్ 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో ఐక్యతా మహాసభ ఉంటుందన్నారు. దేశంలో బలమైన విప్లవ కమ్యునిస్టు పార్టీ నిర్మాణానికి ఈ ఐక్యతా సభ ఒక ముందడుగుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు.మార్చి మూడువ తేదీన వేలాది మందితో




ఖమ్మం నగరంలో మహా ప్రదర్శన బహిరంగ సభ,నాలుగు ఐదు తేదీలలో జరిగే మహాసభకు దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరవుతారని వారన్నారు.మూడు విప్లవ పార్టీల ఐక్యతా మహాసభకు ఆర్థికంగా సహకరించి బహిరంగసభ ప్రదర్శనకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా పంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్,సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్,మండల నాయకులు గుగులోత్ తేజ నాయక్,వేములపల్లి వీరన్న,సత్తిరెడ్డి,కోయిల శ్రీను రావుల నాగేశ్వరరావు,ముత్తి నాగేశ్వరరావు,చీమల వెంకన్న, వేములపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సీపీఎం దరఖాస్తులు

**-రైతు బంధు వెంటనే విడుదల చేయాలి.. సీపీఎం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 5) తెలంగాణ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలుకు ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల వ్యక్తిగత సమస్యలపై దరఖాస్తులను ఇప్పిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.నరేంద్ర,సర్పంచ్ బానోత్ బన్సీలాల్ లు తెలిపారు. శుక్రవారం ఉసిరికాయలపల్లి, గేటురేలకాయలపల్లి,జైత్రాతండా గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాలకు హాజరైనారు .ప్రజాపాలన దరఖాస్తులపై వారు అవగాహన కల్పించారు.లబ్ధిదారుల దరఖాస్తులను పూరించి అధికారులకు అందించి రశీదు పొందేలా పర్యవేక్షించారు.ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో లోపాలను పునరావృత్తం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వం పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు యాసంగి రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే నిధులు రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీపై సత్వరమే చర్యలు తీసుకోని ఖరీఫ్ సీజన్ లోపు కొత్త రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.మహిళలకు



రూ.2500 జనవరి 26 లోపు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటం హర్షనీయమన్నారు.ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీల అమలు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు వజ్జా రామారావు,దాసరి మల్లయ్య, తేజావత్ చందర్,మండల వెంకటేశ్వర్లు, పచ్చిపాల రమేష్,దాసరి సైదులు, నర్సయ్య పండగ కొండయ్య,కుర్సం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసి ప్రియాంక రామకృష్ణ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

## -మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ఖమ్మం నగరం లక్ష్మి గార్డెన్స్ నందు జరిగిన రఘునాదపాలెం మండల జడ్పీటీసీ మాలోత్ ప్రియాంక-రామకృష్ణ వివాహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వది ంచారు.

అనంతరం.ఎస్.ఆర్ గార్డెన్స్ నందు జరిగిన ప్రముఖ వ్యాపారి కటకం గిరి కుమార్తె సంతోషి నిఖిత-శ్రీ విధుల్ నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరుల ఆశీర్వదించారు.మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోరేపల్లి శ్వేత, ఆర్.జే.సి కృష్ణ, మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, గోలి అనూప్, గోలి చిన్నా, మందడపు నర్సింహారావు, తుమ్మలపల్లి మోహనరావు, లక్ష్మణ నాయక్ తదితరులు ఉన్నారు.



# ప్రజా పాలనలో అభయ హస్తం దరఖాస్తులు పరిశీలించిన 57వ డివిజన్ కార్పొరేటర్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

నగరంలోని రమణగుట్ట, వికలాంగుల కాలనీ,57, 58 డివిజన్లో ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం దరఖాస్తులను 57 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ రఫిదాబేగం, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్.కె ముస్తఫా పరిశీలించారు ఈ సందర్భంగా అర్హతల ప్రతి లబ్ధిదారులకు ఆరు గ్యారెంటీలు అందిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులకు అంది ఇవ్వాలని కోరారు .కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు.

# ఆరుగురిపై బైండవర్ కేసులు నమోదు



**కల్లూరు జనవరి5(సూర్య న్యూస్):**

సత్తుపల్లి అబ్కారీ సి ఐ సూచనల తో ఎక్సైజ్ ఎస్సై యం. వెంకటేష్ శుక్రవారం మండల పరిధిలో బత్తు లపల్లి, కొత్త బొడిమల్లే, హనుమ తండా గ్రామాలలో రైడ్స్ నిర్వహించి ఆరుగురి పై కేసులు నమోదు చేయటం జరిగింది. భవిష్యత్ లో కాపుసారా కాయకుండా ఉండేందుకు బైండోవర్ నిమిత్తం కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు ముందు బద్రు, సేలి, ప్రియాంక, చిన్ని, ఆచి , రమణి అను అరుగురుని ప్రవేశపెట్టి బైండ్ ఓవర్ చేయటం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై ఎం. వెంకటేష్ తెలిపారు.ఈ దాడుల్లో అబ్కారీ సిబ్బంది నాగరాజు, విల్సన్, విజయ్, నరసింహ పాల్గొన్నారు.

# పలగాని మల్లేశ్వర రావు పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామాని కి చెందిన పలగాని మల్లేశ్వరరావు పై దాడి చేసి గాయ పరిచి న వ్యక్తిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎరుపాలెం ఎస్సై సురేష్ విలేకరులకు తెలిపారు. ఎస్సై వివరాల మేరకు బనిగండ్లపాడు గ్రామానికి చెందిన పలగాని మల్లేశ్వరరావు 4 వ తారీఖున సాయంత్రం వ్యవసాయ కూలీ గా పని చేసుకుని ఇంటికి వస్తున్న సమయంలో గ్రామ శివారు లో మార్గ మధ్యం లో బనిగండ్లపాడు గ్రామాని కి చెందిన నాయుడు శ్రీనివాసరావు అనే వ్యక్తి పాత గొడవలు మనసులో పెట్టుకొని కోట కత్తితో పలగాని మల్లేశ్వరరావుపై దాడి చేసి గాయపరిచి పారిపోయాడని తెలిపారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం హైదరాబాదు ఉస్మానియా హాస్పిటల్ జాయిన్ చేసినారని పలగాని మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులు ఎర్రుపాలెం పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయగా.. ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెల్లారుపల్లిలో శ్రీ కృష్ణ ఆలయ ప్రారంభోత్సవం...

## -ఘనంగా ధ్వజ సంభ ప్రతిష్ఠ..



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా ధ్వజస్త ంభ ప్రతిష్ఠ శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా ప్రత్యేక పూజలతో గ్రామం అంతా సందడి నెలకొంది. శుక్రవారం ఆల యం ప్రారంభోత్సవం సందర్భంగా ధ్వజస్త ంభం ప్రతిష్ఠించడంతో గ్రామంలోని ప్రతి ఇంట్లో బంధువులతో ఊరంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సుమారు 25 వేల మంది ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. గ్రామంలోని మామిడి తోటలో భక్తులకు రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ద్వారాగొడుగువితరణ





వైరాసూర్యమేజర్ న్యూస్ః-

తమ కుటుంబాల అవసరార్థమై తోపు దుబండ్లపై మారుతున్న ప్రకృతి పరిస్థితులను, ఎండ తీవ్రతలను భరిస్తూ వివిధ రకాల సామాగ్రి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మహిళలకు చేయూతనిచ్చే ఉద్దేశంతో నల్గొండ లయన్ హంగర్ రిలీఫ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ కె.వి ప్రసాద్ సహకారంతో గొడుగులను పంపిణీ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక సైదులు స్వామి గుడి వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలోనే ఉంటూ సామాగ్రి అమ్ముకుంటున్న మహిళలకు లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగులను అందజేస్తూ ఆయన మాట్లాడినారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మాజీ కార్యదర్శి రాయపూడి వెంకటేశు సభ్యులు కట్ల సురేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం ఉత్తీర్ణతకై పనిచేయండి...సోమశేఖర్ శర్మ



కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)...

పదోవతరగతి పరిక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు ఎక్కువ సెలవులు ఉపయోగించుకోకుండా నూరు శాతం ఉత్తీర్ణతకై ప్రతి ఒక్కరు పనిచేయాలని జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ అన్నారు. మండలంలోని తనికెళ్లలో గల గ్రీన్ కళాశాలలో శుక్రవారం 4మండలాల ప్రదనోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ హాజరై ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థుల యొక్క ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని, విద్యార్థుల స్టాండెడ్ పై పరిశీలించి వెనుకబడిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టు పై దృష్టి పెట్టి ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ఖాళీగా ఉన్న పోస్టులలో వేరే పాఠ శాలలో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో %సామీ% రవికుమార్, కొనిజర్ల మండల విద్యాశాఖ అధికారి శ్యాంసన్, కొనిజర్ల, వైరా, చింతకాని, బోనకల్ మండలాల నోడల్ ఆఫీసర్లు అబ్రహాం, మాధవరావు, శ్రీనివాసరావు, దామపుల్లయ్య, నాలుగు మండలాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మాధవరావు మరియు సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# రైతుబంధు నిధులను రైతుల ఖాతాలో జమ చేయాలి

## -తక్షణమే రైతు రుణమాఫీ చెల్లించాలి
## -తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా 2 లక్షల రైతు రుణమాఫీని తక్షణమే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పెట్టుబడులకు గాను యాసంగి సీజన్ గాను ప్రభుత్వం అందించే రైతుబంధు నిధులను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి కలిగిన కొద్ది మంది రైతుల ఖాతాలో నిధులను జమ చేసి ఆపై భూమి కలిగిన రైతులకు రైతుబంధు నిధుల చెల్లింపుల్లో జాప్యం చేయడం సరైనది కాదన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్లో రైతులు సాగుచేసిన చెరకు, వరి ఇతర పంటలకు అవసరమైన సాగునీటిని ఆరుతడులుగా అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. పాలేరు ఆయకట్టు పరిధిలో సాగర్ జలాలను ఆధారం చేసుకుని సాగుచేసిన చెరుకు పంటకు గత కొంతకాలంగా సాగునీరు లేక నిలువునా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెరుకు కటింగ్ చేసేంతవరకు తక్షణమే రెండు నుండి మూడు తడులు సాగర జలాలను అందించి ఎండుతున్న చెరకు పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి, చెరుకు రైతుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రచ్చ నరసింహారావు, మాజీ సొసైటీ చైర్మన్ ఆలగడప అంజయ్య, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, మేకల శేషుబాబు, చింతలపాటి భాస్కర్, మంకెనపల్లి నరసింహారావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ అండదండలు ప్రతి అభిమానికి ఎల్లప్పుడూ ఉంటాయి

## -నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర
## -సండ్ర నీ ధుషాలువాలతో గౌరవసత్కారం చేసిన కుటుంబ సభ్యులు
## -జి డీ పి పల్లిలో నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర
## -మద్దతుగా నిలిచిన అందరకూ బి అర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది మాజీ ఎమ్మెల్యే సండ్ర













కల్లూరు సూర్య న్యూస్ జనవరి (5) :

పట్టణ పరిధిలోని స్వాగత్ రెస్టారెంట్ ప్రక్కన, బీఆర్ఎస్ మండల నాయకులు కట్టా ఆర్లప్ప నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్లప్ప కుటుంబ సభ్యులు సండ్ర కి పుష్ప గుచ్చాలు అందజేసి, దుశాలువాలతో గౌరవ సత్కారం చేశారు. కల్లూరు పంచాయతీ పరిధి లోని జి డి బి పల్లి లో జరిగిన వివాహ రిసెప్షన్ లో మాజీ ఎమ్మెల్యే సండ్ర పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ,పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులకు అన్ని వేళలా నేను అందుబాటులో ఉంటానని, అందరికీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ఏ యం సీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ లు గొర్ల సంజీవరెడ్డి, చల్లగుళ్ళ కృష్ణయ్య, బొబోలు లక్ష్మణరావు, మోదుగు పుల్లారావు, మాజీ జెడ్పీటీసీ మేకల కృష్ణ , బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, సర్పంచ్ రావి సూర్య నారాయణ, నాయకులు కొరకొప్పు ప్రసాద్ , మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, సరాబు వెంకటేశ్వరరావు, కాటేపల్లి రజినీకాంత్, పొట్రు కిరణ్ , పెద్దబోయిన నారాయణరావు, పాలదుగు శంకర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు అజ్మీరా జమలయ్య, బొక్కా వెంకటేశ్వర్లు, దొడ్డపనేని రవి, మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, యంగల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, బీరవల్లి పురుషోత్తం, పరిగడుపు రాము , బొల్లం వెంకటేశ్వర్లు,చాట్ల సునీల్, ఎస్టీ సెల్ మండల నాయకులు జర్పుల రాములు, ఖమ్మంపాటి నాగేశ్వర రావు, కె . కుటుంబరావు , గొర్ల రాంబాబు, చిన్న వెంకటి, పాల్గొన్నారు.

# నాథ్ సీడ్స్‌తో అధిక దిగుబడులు

## -నాథ్ బయో జీన్స్ (ఇండియా) లిమిటెడ్ ఎస్ఓ రాజారెడ్డి



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-

నాథ్ సిడ్స్ శక్తి ఫ్లస్ మిర్చి విత్తనాలతో అధిక దిగుబడులు వస్తాయని నాథ్ బయో జీన్స్ (ఇండియా) లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ రాజారెడ్డి అన్నారు. ముదిగొండ మండల పరిధిలో పమ్మి గ్రామంలో రైతు చావా శ్రీనివాసరావు మిర్చి తోటలో నాథ్ సిడ్స్ కంపెని ఆధ్వర్యంలో శుక్రవారం క్షేత్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మిర్చి తోటను కలియతిరిగి దిగుబడి బాగుందని రైతు శ్రీనివాస రావును అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి, కుక్కరును బహుమతిగా అందజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ నాథ్ సిడ్స్ శక్తి ఫ్లస్ మిర్చి విత్తనాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. శక్తి ఫ్లస్ మిర్చి విత్తనాలు సాగు చేసి మిర్చి పంట దిగుబడులు అధికంగా పొందాలని ఆయన రైతులను కోరారు.

ఈకార్యక్రమంలో కమలాపురం గ్రామ ఉపసర్పంచ్ అవసాని వెంకన్న,నాథ్ సిడ్స్ సేల్స్ మేనేజర్ సాయి,భారతి సిడ్స్ డిస్ట్రిబ్యూటర్ ఏపూరి ఉపేందర్,భారతి సిడ్స్ సిబ్బంది రాధారావు నవీన్, మధురెడ్డి,రైతులు వడ్డేల్లి వీరరాఘవులు,వడ్డెల్లి కిరణ్,మేకపోతుల భద్రయ్య,కాశయ్య,రేగళ్ల సీత రాములు,ఏపూరి శ్రీనివాసరావు,నెల్లూరి వేణుగో పాల్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేయడమే నా ధ్యేయం

- పాల్వంచ రూపు రేఖలు మార్చి చూపిస్తా.
- పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి.
- అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేను
- వార్డు సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సీతారామపట్నంలో జరిగిన ప్రజాపాలన వార్డ్ సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని, ప్రత్యేకంగా పాల్వంచ పట్టణ రూపు రేఖలు మార్చి చూపిస్తానని అన్నారు. అభివృద్ధి పనులు, వార్డులలో మౌలిక వసతుల కల్పన విషయంలో అధికారులు సిబ్బంది అలసత్వం వహిస్తే సహించబోనని, అంకితభావంతో అధికారులందరూ పనిచేయాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, మున్సిపల్ డిఈ, ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, టౌన్ ఎస్సైలు బాణాల రాము, రాఘవయ్య, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాష, నాయకులు అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, వైయస్ గిరి, ఎస్.కె.పాషా, టిడిపి నాయకులు బూరుగుపల్లి ప్రసాద్, మేదరమెట్ల నారాయణ, కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, మైనార్టీ నాయకులు రషీద్, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఉద్యోగి బోశాల రమేష్ మృతి



## – నివాళులు అర్పించిన మడత వెంకట్ గౌడ్

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – సామాన్య కుటుంబంలో పుట్టి ఒక బ్యాంక్ ఎంప్లాయ్ గా ఇల్లందు ప్రాంత ప్రజలకు 30 సంవత్సరాల పాటు సేవలందించిన బోశాల రమేష్ తెల్లవారుజామున ఖమ్మంలోని ఒక ఆసుపత్రిలో మృతి చెందారు. రమేష్ మృతి వార్త తెలుసుకున్న పట్టణ ప్రజలు పాత ఇల్లందులపాడులోని ఆయన నివాస గృహనికి తండోప తండాలుగా వచ్చి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా బ్యాంక్ ఎంప్లాయిస్ సమస్యల మీద పోరాటం చేస్తూ తనకంటూఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి బోశాల రమేష్ వ్యాపార, రైతులకు బ్యాంకు ఉద్యోగిగా సలహాలు సూచనలు ఇస్తూ అందరి అభిమానాన్ని చురగన్న వ్యక్తి గోశాల రమేష్ ఆయన లేని లోటు బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కి ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలకు తీరనిలోటని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ అన్నారు. రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఏఐటీయూసీ రాష్ట్రసమితి సభ్యులు కే.సారయ్య, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మాదారం స్టీల్ ప్లాంట్ ఏఐటియుసి నాయకులు నరహరి ఇతర మిత్ర బృందం నివాళులర్పించారు.

# యూనిఫామ్ కుట్టుటకు అర్హులైన గిరిజనుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – 24-25 విద్యా సంవత్సరంనకు గాను ఖమ్మం రీజియన్‌లో గల 8 ఈఎంఆర్ఎస్ పాఠశాలలకు యూనిఫామ్ కుట్టుటకు అర్హులైన ఎస్టీ గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన గిరిజన అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు 1000 రూపాయలు దరఖాస్తు ఫారంతో ప్రాంతీయ సమన్వయ అధికారి గిరిజన గురుకులాల సంస్థ ఐటీడీఏ భద్రాచలం కార్యాలయములో సమర్పించాలని, పూర్తి వివరాల కొరకు 99497 23291, 91825 52138 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జిల్లా సహకార శాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్, గండు భరత్, పాత పాల్వంచ చారి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన "పెండ్యాల"

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

